

## కార్వేటినగరంలో ద్రౌపదీదేవి ఊరేగింపు

కార్వేటినగరం, జూన్ 25 ప్రభాతవార్త: కార్వేటినగరం శ్రీద్రౌపదీదేవి సమేత ధర్మరాజులస్వామి వార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ద్రౌపదీదేవిని అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఆదివారం మధ్యాహ్నం భాగవ తారిణి రెడ్డెమ్మ హరికథ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి శ్రీవెంకటేశ్వరనాటక కళా మండలి నాటకప్రదర్శన జరిపారు. లక్కాగృహ దహనము ఘట్టాన్ని ప్రజలకు కన్నులకు కట్టినట్లు వివరించారు. ఉభయదారులైన రజకకులస్థులు కార్యక్రమాన్ని జరిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పోకల సోమనాథ్, హరిబాబు, శివప్రకాష్, కృష్ణయ్య, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## హామీలు గాలికొదిలేశారు

### జగన్‌పై నారా లోకేష్ ధ్వజం

పాదయాత్రలో అభివాదం చేస్తున్న నారా లోకేష్



నాయుడుపేట, జూన్ 25 ప్రభాతవార్త

ఎన్నో హామీలిచ్చి ఒక్క అవకాశం ఇవ్వాలని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను గాలికొదిలేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాయుడుపేట మండలం మేనకూరు నుంచి యువగళం పాదయాత్రను ఆయన నిర్వహించారు. దారి పొడవునా ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ముద్దాడుతూ, ప్రజలను షేక్ హ్యాండ్ ఇస్తూ, ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ లోకేష్ హుషారుగా పాదయాత్ర చేపట్టారు. అనంతరం నాయుడుపేటలోని గాంధీ మందిరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రజలు జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి బాధపడుతున్నారని అన్నారు. గత 137 రోజులుగా తాను యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుంటే జగన్ కొత్త కొత్త పథకాలకు రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. జగన్‌కు బీసీలంటే ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు. తన అక్కను వేధిస్తున్న వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించిన యువకుడిని పెట్రోల్ పోసి తగులబెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించలేని జగన్ సినిమా తీస్తున్న రామ్‌గోపాల్ వర్మతో మాట్లాడేందుకు మాత్రం సమయం కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని ధరలను పెంచేసి పేదల నడ్డివిరిచారన్నారు. మైనారిటీలకు రావాల్సిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం విస్మరించిందన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న వైసీపీ నేతల ఆగడాలను ప్రస్తావించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే తల్లికి వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చదువుకునే ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్‌లో ఏడాదికి రూ.15 వేలు జమ చేస్తామని, ఎంతమంది పిల్లలు అంతమందికీ డబ్బులిస్తామన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 రూపాయలు ఇస్తామని, ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. లోకేష్ వెంట కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా వెంకటరత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, కొండేపాటి గంగాప్రసాద్, శ్రీరామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సమస్యలపై పోరాటం చేసేవారేరీ!?

### తెలుగుతమ్ముళ్ళలో వీడని నైరాశ్యం

### పదవులకోసమే ప్రాకులాట

ప్రభాతవార్త-తిరుపతి:



ఎన్నికలకు మరో ఏడెనిమిదినెలలు సమయం ఉన్నప్పటికీ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ప్రజాసమస్యలపై గొంతెత్తి పోరాటం చేసే తెలుగుతమ్ముళ్ళు రోజురోజుకూ బలహీనపడుతున్నారనే విమర్శలు సొంత పార్టీలోనే వెల్లువెత్తుతున్నాయి. కనీస సౌకర్యాలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజల తరపున నిలబడి పోరాటం చేసేవారెవరనే ప్రశ్నలు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో గుప్పుమంటోంది. ముప్పైనలభై సంవత్సరాల అనుభవం పేరుతో ,పార్టీలో సీనియర్లమంటూ పదవులకోసం పోరాటం చేసే నాయకులు ఆధిపత్యపోరుతో కార్యకర్తలను ఇబ్బందిపెడుతున్నారనే వ్యాఖ్యలు బహటంగానే వినిపిస్తున్నారు. గత నాలుగుసంవత్సరాలుగా ఇదే పరిస్థితి కనిపిస్తున్నా నేతల్లో, కేడర్‌లో మార్పు లేకపోతోందనే ఆవేదన కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలకు సిద్ధమయ్యేలా పార్టీ కేడర్‌ను బలోపేతం చేసే దిశగా అధినేత చంద్రబాబు, యువనేత నారాలోకేశ్ పలు కార్యక్రమాల పేరుతో కేడర్‌ను ఉత్సాహపరిచేలా ముందుకు వస్తున్నా పనిచేసేవారే ఎవరనేది పార్టీ కార్యకర్తల్లో, అభిమానుల్లో వ్యక్తమవుతున్న అసహనం. ఇందుకు ఇప్పటికే ప్రభుత్వం సామాన్యుడిపై భారంగా పలురకాల పేర్లతో పెంచిన విద్యుత్‌ఛార్జీలు ఓ వైపు ఉంటే నిత్యావసరవస్తువులు ధరలు ఆకాశాన్నంటాయి. కొన్నిప్రాంతాల్లో రేషన్‌దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు చేరడంలేదనే ఫిర్యాదులు....రేషన్‌కార్డుల కోసం తిప్పలు, భూ ఆక్రమణలు వంటి సమస్యలు ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఎదురవుతున్నా టిడిపి నేతలు పట్టించుకునే పాపానలేదనే ఆవేదన స్థానిక ప్రజలు వెలిబుస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రజాసమస్యలు పట్టించుకుని, వారి తరపున పోరాటం చేసే నాయకులు లేరంటే అతిశయోక్తిలేదని, ఏదో చుట్టపుచూపుగా ఫోటోలకే పరిమితమైపోతున్నారని కార్యకర్తలు అసంతృప్తి చెందుతున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండాలని, ప్రజల అభిప్రాయం మేరకు టిక్కెట్లు ఇస్తానని చంద్రబాబు స్పష్టం చేస్తున్నా నాయకుల్లో మార్పురావడం లేదనే కేడర్ వాదన. ఇదే పరిస్థితి తిరుపతి, చిత్తూరు, శ్రీకాళహస్తి, పలమనేరు, జిడినెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాలతోబాటు అన్ని చోట్లా ఉందని చెబుతున్నారు. మరీ పదవులు కోసం ,టిక్కెట్లు కోసం పరుగులుతీస్తున్న పార్టీ నేతలు ప్రజా సమస్యలపై పోరాటం చేసేదెప్పుడనే వ్యాఖ్యలు కార్యకర్తల్లో వినిపిస్తుంది. తిరుపతి, చిత్తూరు పార్లమెంట్ పరిధిలో నాయకుల పనితీరు ఎక్కడివేసిన గొంగడి అక్కడేననే వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో చంద్రబాబు తన సొంత ఉమ్మడిచిత్తూరుజిల్లాలో 14 నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించి పార్టీకేడర్ పనిచేసేలా దిశానిర్దేశం చేస్తే తప్ప రానున్న ఎన్నికలకు తక్కువసమయం ఉండటంతో ప్రజల విశ్వాసం చూరగొనలేరనే మాటలు గుప్పుమంటున్నాయి.

### ప్రభుత్వ భూములు ఆక్రమించుకొంటే

## క్రిమినల్ కేసులు

**కలెక్టర్ సగిలి షన్మోహన్**

చిత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త: ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ తహసిల్దార్లను ఆదేశించారు. ప్రభుత్వ భూములను సంరక్షించడానికి జిల్లా అధికార యంత్రాంగం గత కొంతకాలంగా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కలెక్టర్ సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పటిష్ట చర్యలు తీసుకొంటున్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీఓలు, తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఎవరైనా ఆక్రమితదారులు ప్రభుత్వ భూముల్లో వుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించి వాటిని అక్రమంగా విక్రయించడం చట్టరీత్యా నేరమని రెవెన్యూ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించడానికి రెవెన్యూ యంత్రాంగం ఇప్పటికే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు మండలాల్లో సర్వే నెంబర్లతో పాటు వివరాలను సేకరించే పనిలో నిమగ్నం అయ్యారు. ఇప్పటికే చిత్తూరు రూరల్ మండల పరిధిలో పెద్దిశెట్టిపల్లి గ్రామం వద్ద సర్వేనెం.130, తిమ్మసముద్రం గ్రామ పరిసరాల్లో సర్వేనెం.89/11లను రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములుగా గుర్తించి బోర్డులు పెట్టడం జరిగింది. మిగిలిన మండలాల్లో సైతం నివేదికలు అందిన అనంతరం పరిశీలించి తగు చర్యలు తీసుకోనున్నారు.

## ప్రియభక్తుడి భుజస్కంధాలపై శ్రీరామచంద్రుడు

### వైభవంగా సాక్షాత్కార వైభవోత్సవాలు



చంద్రగిరి, జూన్ 25 ప్రభాతవార్త: ప్రియభక్తుడైన హనుమంతుని వాహనంగా చేసుకుని శ్రీరామచంద్రుడి అవతారంలో కళ్యాణ వెంకన్న తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, నిత్యకైంకర్యాలను నిర్వహించారు. సాక్షాత్కార వైభవోత్సవాలను పురస్కరించుకుని ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, గంధంతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి స్వామివారు శ్రీరామచంద్రుడు అలంకరణలో తన ప్రియభక్తుడైన హనుమంతుడిని వాహనంగా చేసుకుని తిరుమాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. వేదాలు, వ్యాకరణాలు, క్షుణ్ణంగా తెలిసిన ఆంజనేయస్వామి వారిని సేవించడం, దర్శించడం ద్వారా బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, చైతన్యం, వాక్‌శక్తి సిద్ధిస్తాయి. అట్టి హనుమంతుడిని వాహనంగా చేసుకుని తిరుమాడ వీధులలో విహరించే శ్రీరామచంద్రుడిని దర్శించుకోవడం ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుందని పురాణాలు వివరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్స్ టి.వెంకటస్వామి, నర్రా మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్స్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు, అర్చకులు శేషాచార్యులు, నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిమయంగా వైసీపీ పాలన

### కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవాసిన్హాచౌహాన్



వెంకటగిరి, జూన్ 25, ప్రభాతవార్త: వైసీపీ ప్రభుత్వం అవినీతిమయంగా ఉందని కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవాసిన్హాచౌహాన్ ఆరోపించారు. వెంకటగిరిలోని ఒక కళ్యాణ మండపంలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూ కబ్జాలు, ఇసుక మాఫియా ఎక్కువగా సాగుతున్నాయని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీవితాంతం ప్రధాన మంత్రిగా ఉంటారని చెప్పారు. నరేంద్ర మోదీ వలన భారతదేశం ప్రపంచంలోనే ఉన్నతంగా ఉన్నట్లు చెప్పారు. 2024వ సంవత్సరంలో జరగబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ గెలుపుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. ఇసుక, భూకబ్జాల మాఫియా ఎక్కువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు, భాస్కర్, యోగేశ్వర్‌నాయుడు, శివకోటి, శ్రావణ్, దశయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధిష్టానం కోరినప్పుడు రాజీనామా చేస్తా

### - ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి



వెంకటగిరి, జూన్ 25, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధిష్టానం కోరినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని తెలుగు గంగ అతిథి గృహంలో ఆయన ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తనను పదవికి రాజీనామా చేయమని కొందరు కోరుతున్నారని, టీడీపీ అధిష్టానం కోరినప్పుడు రాజీనామా చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ క్రీడాకారుడినని, నన్ను తన్నితే నెల్లూరులో పడాల్సింది, ఆత్మకూరులో పడ్డానని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో ఫుట్‌బాల్ క్రీడాకారులను వెంకటగిరిలో సిద్ధం చేశానని వారు ఆడుకుంటారని తెలిపారు. వారు తన్నితే ఎక్కడ పడతారో కూడా తెలియదన్నారు. ఆరోగ్యకరమైన విమర్శలు చేయాలే తప్ప ఇబ్బందికరమైన ఆరోపణలు చేయరాదని తెలిపారు. తాను వెంకటగిరి విడిచిపెట్టి పోలేదని, వెంకటగిరితో అనుబంధం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ గుణపాఠం చెబుతారని తెలిపారు. రాజ్యాంగ శక్తిగా రామ్‌కుమార్‌రెడ్డి వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. వెంకటగింరి ప్రజలకు అన్నీ తెలుసునని తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు మంచి స్పందన ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### కాణిపాకంలో శాస్త్రసోక్తంగా

## భానుసప్తమి ప్రత్యేకపూజలు





కాణిపాకం, జూన్ 25 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో ఆదివారం వైవస్వత భాను సప్తమిని పుస్కరించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆదివారం సప్తమితిథి వచ్చే అత్యంత విశిష్టమైన రోజు భానుసప్తమి సందర్భంగా కాణిపాకం దేవస్థానం అనుబంధ అలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో సూర్య భగవానునికి ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. అలాగే ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో సూర్య భగవానునికి ప్రత్యేకపూజలు నిర్వహించి శ్రీసూర్య ఆరాధన తృచ విధానంతో సూర్య నమస్కారములు వేదోక్తంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓ రవీంద్రబాబులు ఈపూజల్లో పాల్గొని సూర్య నమస్కారములు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెడెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## చెరువులో పడి విద్యార్థిని మృతి



మృతి చెందిన విద్యార్థిని శ్రీలత

గంగవరం, జూన్ 25 ,ప్రభాతవార్త : చెరువులో పడి ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని కల్లుపల్లె గ్రామానికి చెందిన వెంకటరమణ కుమార్తె శ్రీలత(14) అనే బాలిక కల్లుపల్లె ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సెలవు దినం కావడంతో గ్రామ సమీపంలోని పెద్ద చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్ళింది. బట్టలు ఉతుకు తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడిపోయింది. అక్కడే చేపలు పడుతున్న కొందరు యువకులు బాలిక చెరువులో పడిపోయిన విషయాన్ని గమనించి వెంటనే ఆ యువకులు చెరువులో బాలిక కోసం గాలించగా బాలిక అప్పటికే మృతి చెందింది. గతంలోను వెంటరమణ మొదటి భార్య ఇద్దరు కుమార్తెలు కూడా ఇదే విధంగా చెరువులో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

చిత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త: చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గిరింపేట సిద్ధార్థనగర్ ఎఎస్ఎన్ టవర్స్‌లో ఆదివారం ఓ వివాహిత ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. భార్యభర్తల మధ్య జరిగిన ఘర్షణలో క్షణికావేశంతో వివాహిత ఆవేశంగా ఇంట్లోకి వెళ్ళి గడియ పెట్టుకొని ఫ్యానుకు ఉరి వేసుకొంది. చిత్తూరు రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించే వినోద్‌కుమార్, ప్రియ(34)లకు పదేళ్ళ క్రితం వివాహం జరిగింది. వీరికి నాలుగు, ఏడాదిన్నర సంవత్సరాల ఇద్దరు పిల్లలు వున్నారు. ఈ క్రమంలో వినోద్‌కుమార్, ప్రియలు ఇంట్లో తరచు గొడవలు పడేవారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం వినోద్‌కుమార్, ప్రియలు ఇంట్లో ఘర్షణ పడ్డారు. భర్తతో ఘర్షణ పడిన ప్రియ ఆవేశంతో ఇంట్లోని గదిలోకి వెళ్ళి తలుపు మూసుకొంది. గదిలోని ఫ్యానుకు ప్రియ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ప్రియ ఆవేశంతో ఆత్మహత్య చేసుకొంటోందని గుర్తించిన భర్త వినోద్‌కుమార్ హుటాహుటిన గదిలోకి వెళ్ళి ఫ్యాను ఉరితాడుకు వ్రేలాడుతున్న ప్రియ దేహంను కిందికి దించి చికిత్స నిమిత్తం చీలాపల్లి సిఎంసి ఆసుపత్రికి తరలించాడు. అక్కడికి వెళ్ళిన అనంతరం వైద్యులు ప్రియ దేహంను పరిశీలించి మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. టుటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో కుంబాభిషేకాలు, ధర్మరాజుల తిరునాళ్ళు



హిడింబాసుర వధ దృశ్యం

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు రెండు ఆలయాల కుంబాభిషేకాలు, మరో వైపు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, ఇంకొక వైపు ఆలయంలో వారంతపు రద్దీతో పట్టణం కిట కిటలాడింది. ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం బకాసుర భిక్షాటనం, సాయంత్రం ఆలయం వద్ద హిడింబాసుర, బకాసుర వధ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. కాగా ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకొని ఆలయాల జీర్ణోద్ధారణ కార్యక్రమాలను ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వీరభద్రస్వామి ఆలయం జీర్ణోద్ధారణ గావించారు. అలాగే కైలాసగిరుల్లో వెలసిన కాలభైరవ స్వామి ఆలయం జీర్ణోద్ధారణ కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం కుంబాభిషేకం జరిపారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, శ్రీదేవి హాజరయ్యారు. కాగా ఆలయ ప్రధాన అభిషేకం గురుకుల్ డాక్టర్ స్వామినాథన్, అలయ అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ఇఇ నూకా రత్నం, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, వేదపండితులు అర్ధగిరి, నిరంజన్ గురుకుల్, పరిచారకులు గోవిందశర్మ, రాకేష్ శర్మ, మోహన్ శర్మ, అప్పాజీ శర్మ, దేవస్థానం సిబ్బంది సుదర్శనంరెడ్డి, కామేశ్వరరావుయోగి, లక్ష్మీపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎన్‌జి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోటేశ్వరరావు

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్) జూన్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ఎపి ఎన్‌జిఓ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏర్పేడుకు చెందిన తోటకూర కోటేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర సంఘం నిర్ణయం తీసుకుంది. ఆదివారం విజయవాడలో ఎపిఎన్‌జిఓ భవన్‌లో రాష్ట్రనాయకుడు బండి శ్రీనివాసులు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తోటకూర కోటేశ్వరరావును ఎంపిక చేసినట్లు ప్రకటించారు. సచివాలయ ఉద్యోగిగా ఉన్న కోటేశ్వరరావుకు పదవి లభించటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## నల్లగంగమ్మ అమ్మవారికి వెండికవచాలకు నగదు వితరణ

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త



పట్టణంలోని తెట్టు వద్ద మహిమాన్వితంగా వెలసిన నల్లగంగమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారికి భక్తుల విరాళాలతో వెండికవచము చేయించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సంకల్పించారు. ఇందులో భాగంగా ఆదివారం రివర్ ఫ్రంట్ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో ఎం.సుబ్రమణ్యం నాయుడు, కంటా వెంకటేశ్వర్లు, జి.వెంకట్రామానాయుడు, విజయబాబు, చిలుకూరు సిద్దునాయుడు, దొడ్డనాగేశ్వరరావు, కోదండన్, సోమశేఖర్, రుద్రరాజు, చంద్రబాబు తదితరులు దేవస్థానానికి రూ.80వేలు విరాళంగా ఆలయ కమిటీ ఛైర్మన్ కంటారమేష్ మరియు సభ్యులు ప్రదీప్, అనిల్, నారాయణ, పూజారి శంకర్, గుణ, కపిల్ తదితరులుకు అందించారు. ఈసందర్భంగా ఆలయ ఛైర్మన్ కంటా రమేష్ మాట్లాడుతూ అమ్మవారి వెండికవచానికి భక్తులు ధనరూపేణా, వస్తురూపేనా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా నగదు విరాళాన్ని అందించిన ఫ్రంట్‌ఎస్టేట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు.

## అనిల్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకో..

-టిడిపి మహిళా నేత



శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను విమర్శించేటపుడు నోరు అదుపులో పెట్టుకోవాలని మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్‌ను తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల.ఉష ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరులో రౌడీయుజం చేస్తూన్న అనిల్‌కుమార్‌యాదవ్ తన స్థాయిని మరచి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. నారాలోకేష్ చేస్తున్నది పాదయాత్ర కాదని..జగన్ చేసింది మాత్రమే పాదయాత్ర అని అనిల్‌కుమార్ యాదవ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారాలోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేస్తారన్నారు. నేడు వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుంటోందని కనీసం ప్రకృతి వనరులను కూడా వదలడం లేదన్నారు. నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేక మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని చక్రాల.ఉష అన్నారు. ఆయనకు నెల్లూరు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## తిరుపతి ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపకులపతి

తిరుపతి (విద్య), జూన్ 25, ప్రభాతవార్త



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఆచార్య డి. భారతి ఆదివారం సాయంకాలం తిరుపతి ఎంపి గురుమూర్తిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి యూనివర్సిటీ అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. కొత్తగా భాధ్యతలు చేపట్టిన ఉపకులపతి వారు అభినందనలు తెలిపారు.

## మాజీ ఎంఎల్‌ఏకు సత్కారం

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ ఎస్సీవీ నాయుడును చింతాప్రసాద్ ఆయన అనుచరులు ఈనెల 29న విజయవాడలోని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కప్పుకోనున్న విషయం విదితమే. ఈనేపథ్యంలో చింతాప్రసాద్ యాదవ్ ఆయన అనుచరులు ఎస్సీవీని సత్కరించారు.

## వైద్యశిబిరానికి విశేషస్పందన

తొట్టంబేడు, జూన్ 25 ప్రభాతవార్త



పట్టణంలోని బహదూరుపేట నల్లగంగమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్, మరియు ఎంజిఎం ఆస్పత్రి సంయుక్తంగా ఆదివారం నిర్వహించి ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. బహదూరుపేట ప్రాంతానికి చెందిన సుమారు 150మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై ఉచిత వైద్యసేవలు పొందారు. సీనియర్ గుండె వైద్యనిపుణులు డాక్టర్ వివేక్‌చైతన్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్, ఎంజిఎం ఆస్పత్రి సంయుక్తంగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్న ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ముందస్తుగా రోగాలను గుర్తించి సకాలంలో నయం చేయడమే లక్ష్యంగావైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నల్లగంగమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కంటా రమేష్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కామేష్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన అంకమ్మ తిరుణాళ్లు

పుత్తూరురూరల్, జూన్ 25 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం గేటు పుత్తూరు కామరాజు నగర్‌లో వెలసిన గ్రామదేవత అంకాళమ్మ తిరుణాళ్ల ఆదివారంతో ముగిసింది. మూడురోజుల పాటు ఈ తిరుణాళ్ళ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహానికి పూలమాలలు వేసి విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించి డప్పు వాయిద్యాలు నడుమ బాణసంచా పేలుస్తూపురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న భానుప్రకాష్

నగరి, జూన్ 25 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాయదయాత్రలో నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. ఆయనతో కలసి పాదయాత్రలో పాల్గొన్నారు. గాలి భానుప్రకాష్‌తో పాటు నగరి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం వృద్దులకు అన్నదానం

కార్వేటినగరం,జూన్ 25 ప్రభాతవార్త:



కార్వేటినగరం రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాంధీ ఆశ్రమంలోని వృద్దులకు అన్నదానం చేశారు. కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయితి పరిధిలోని ఎమ్ఆర్ కండ్రిగ గ్రామానికి చెందిన కె.సుబ్రమణ్యంరెడ్డి మొదటి వర్ధంతి సంధర్భంగా కుమారులు కె.బ్రహ్మానందరెడ్డి,కోడలు గౌతమి,చిన్న కుమారుడు మనోహర్‌రెడ్డి, కోడలు నదియ,మనవళ్ళు మోహిత్‌రెడ్డి,హర్షిత్‌రెడ్డి,జ్యోతీశ్వర్, దివ్యశ్రీ, కుటుంబసభ్యులు కిరణ్,ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో 50ఇండ్లు పూర్తి

కార్వేటినగరం,జూన్ 25 ప్రభాతవార్త:



కార్వేటినగరం పంచాయితి పరిధిలోని పద్మసరస్సు జగనన్న కాలనీలో 149 ఇండ్లు మంజూరు చేయగా 50ఇండ్లు పూర్తయ్యిందని,మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నట్లు ఎంపిడిఓ మురళీమోహన్ తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన బిఎల్‌సి స్కీమ్ అందరికి ఇండ్ల పథకం 2015 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం వరకు 8సంవత్సరాలు అయినందున ఇండ్లు నిర్మించుకున్న లబ్దిదారులతో ఈనెల 24నుండి25వరకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాలు అమలు చేసినందులకు ప్రధానమంత్రి నరేంద్రమోడి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్‌ప్రాజెక్టు డైరెక్టర్ పద్మనాభం,సర్పంచ్ ధనంజయవర్మ, హౌసింగ్ అధికారులు వెంకటేశ్వర్లు,యోగమూర్తినాయుడు, కేశవులు, సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే అర్హత ఎవరికి లేదు

రేణిగుంట, జూన్ 24 ప్రభాతవార్త:



అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని విమర్శించే అర్హత తెలుగుదేశం పార్టీ నేతలకు లేదని వైసీపీ నేతలు ఘాటుగా స్పందించారు. ఆదివారం రేణిగుంట వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైసీపీ నేతలు టీడీపీ నేతల వైఖరిపై తీవ్ర అసంతృప్తి, నిరసనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి విమర్శించే స్థాయి ఎవరికి లేదన్నారు. వైసీపీ పార్టీలో భూ కబ్జాలకు పాల్పడే వారు ఎవరూ లేరన్నారు. టీడీపీ నేతలు తమకు తాము ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. భూ కబ్జాలు చేసినది ఎవరో ప్రజలకు తెలుసునన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి చవక బారు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హై కోర్టు అడ్వకేట్ పేరూరు మునిరెడ్డి సిట్టింగ్ జడ్జి చేత విచారణకు సిద్ధమా అంటూ టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌చార్జి సుధీర్‌రెడ్డిపై చేసిన ఛాలెంజ్‌ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎవరు ఎలాంటి వారోరానున్న సార్వత్రిక ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. గత ప్రభుత్వంలో కొంత మంది తెలుగు తమ్ముళ్ళకు తప్ప ప్రజలకు ఒక్కరికి కూడా బ్యాన్ బూచిని చూపి ఒక్క సెంటు జాగ ఇవ్వలేదన్నారు. అలాంటిది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆశయ సాధనలో భాగంగా రేణిగుంట మండలంలో దాదాపు పదివేల మందికి ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత మధుసూదన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ మండల పార్టీ నాయకుడి బండారం బయట పెట్టాల్సి వస్తోందని, వైసీపీ నేత, అడ్వకేట్ పేరూరు పురుషోత్తంరెడ్డి హెచ్చరించారు. అన్న సామిపల్లిలో పాఠశాల స్థలాన్ని తమ కుటుంబం ఇచ్చిందని అది కూడా గత టీడీపీ ప్రభుత్వంలో టీడీపీ ప్రతినిధులు అభ్యర్థన మేరకు అన్నారు. అలాంటి కుటుంబానికి ఇతరుల స్థలాన్ని ఆక్రమించాల్సిన అగత్యం లేదన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నాగేషం, మండల వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, వైసీపీ నేతలు షబ్బీర్ అహ్మద్, ఇరానీ ఖాదిర్, ఇన్బానాధన్, టెంకాయల మల్లి, బుజ్జమ్మ, ఈశ్వరి పాల్గొన్నారు.

## ప్రజాశక్తి వారిచే ఉచిత మెగా మెడికల్ క్యాంపు

తిరుపతి కలెక్టరేట్, జూన్ 25, ప్రభాతవార్త



తిరుపతిలోని బిటిఆర్ కాలనీలో ప్రజాశక్తి ఉచితం మెడికల్ మెగా క్యాంపు ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి, డిఎంహెచ్ఓ డా. శ్రీహరి, డా. సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ఇలానే ప్రజలకు ఎన్నో ఉచిత వైద్యం అందించాలని చెప్పారు. ఇందులో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ రేణిగుంట వారిచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ డాక్టర్లు, నర్సులు పాల్గొని ఎంతో మందికి ఉచిత వైద్యం అందించారు.

## అంకమ్మగుడి భూమి పూజ

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జూన్ 25 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం కందాడు దళితవాడలో కొత్తగా నిర్మించనున్న అంకమ్మగుడికి ఆదివారం భూమి పూజలు జరిపారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. మండలంలోని పలు గ్రామాల్లో ధార్మిక కార్యక్రమాలకు పవిత్రారెడ్డి హాజరౌతూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. అంతేకాక రాబోవు రోజుల్లో జరుగు ఎన్నికల్లో నిత్యం మీతో ఉంటూ మీ సమస్యలను పరిష్కరిస్తూ మీలో ఒక్కరుగా ఉంటున్న తన తండ్రిని గెలిపించమని ప్రజల్ని కోరుతూ దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. కందాడు దళిత వాడలో భూమి పూజలు చేసిన కొత్త అంకమ్మ ఆలయం త్వరలోనే పూర్తి చేసి అమ్మవారికి ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు రామకృష్ణారెడ్డి, పరంధామరెడ్డి, బత్తెయ్యయాదవ్,నాగరాజు, దాము, ప్రసాద్,భాస్కర్, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాతవీరాపురంలో పవిత్రమ్మ పర్యటన

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూన్ 25 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం పాతవీరాపురం గ్రామంలో ఆదివారం వైకాపా రేణిగుంట ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఆమెకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కొంగర మునిరత్నం రెడ్డి ఇంట్లో కార్యక్రమాలకు ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలోని మునీశ్వరాలయంను దర్శించుకున్నారు. అక్కడ పూజలు జరిపారు. ఆమెకు సర్పంచ్ మంజూల సారధ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.మాజీ ఎంపిటిసిలు చెంబేటి మునిరత్నం రెడ్డి, రెడ్డివారి కొదండరామిరెడ్డి, గురువారెడ్డి, రెడ్డివారి మోహన్‌రెడ్డి, హరిదాసురెడ్డి, సుదాకర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

# తిరుపతి డివిజన్

## రేపు డయల్ యువర్ స్విమ్స్ కార్యక్రమం ప్రారంభం

తిరుపతి టౌన్, జూన్ 25, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ తిరుపతి నందు డయల్ యువర్ స్విమ్స్ కార్యక్రమం మంగళవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటలకు స్విమ్స్ కమిటీ హాల్ నందు నిర్వహించనున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ బి. వెంగమ్మ పాల్గొంటారని స్విమ్స్ హాస్పిటల్ పై మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, సందేహాలు, ఈ ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా నేరుగా డైరెక్టర్‌తో మాట్లాడవచ్చునని డాక్టర్ రామ్ తెలియజేస్తున్నారు. ఇక పై ఈ కార్యక్రమం ప్రతి నెల చివరి మంగళవారం రోజున జరుగుతుందని తెలియజేసారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 0877-2246188కు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు తెలియజేయడం కోసం పత్రికల వారు, టీవీ ఛానెల్ల వారు దయచేసి ప్రచరించవల్సిందిగా కోరారు.

## అన్నా క్యాంటీన్ తరహా భోజనం

ఉచితంగా పేదలకు పంపిణీ

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్

చంద్రగిరి, జూన్ 25 ప్రభాతవార్త:



చంద్రగిరి వారపు సంతలో నిరుపేదలకు అన్నా క్యాంటీన్ తరహా భోజనం ఉచితంగా అందించినట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్ తెలిపారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని ఆదేశాల మేరకు ఆదివారం టవర్ క్లాక్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, టిడిపి గల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సక్కుర్‌ధనంజయరెడ్డి,నాయకులు మంగాపురం భాస్కర్ రాయల్,మండలంలోకేష్‌రాయల్, పాలొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చడమే ఎంఎల్‌ఏ లక్ష్యం

వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి

చంద్రగిరి, జూన్ 25 ప్రభాతవార్త:



వారపు సంతకు వచ్చే పేదవారి ఆకలి భాధలు తీర్చడమే ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లక్ష్యమని వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద ఆదివారం వైసిపి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గల ప్రజలను తన కుటుంబంగా భావించే ఎంఎల్ఏ ప్రజల ప్రకృతి వైపరిత్యాలతో తీవ్ర కష్టాలు పడుతుండగా తన వంతు దాతృత్వంతో ఆదుకున్న మానవతావాధి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాదవరెడ్డి, చంద్రగిరి డివిజన్ కన్వీనర్ కుప్పిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అమ్మవారి ఆలయ కమిటీ సభ్యుడు వేమారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ బండారు హేమచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

తిరుపతి కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త



రాజంపేట, సానిపాయ పరిధిలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 13 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులకు చెందిన టీమ్‌లు శనివారం కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ సానిపాయ రేంజిలోని రాయవరం సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టారు. వీరు ముదుంపాడు ప్రాంతానికి చేరుకునే సరికి కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళతూ కనిపించారు. దీంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, దుంగలు పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో ఐదు ఎర్రచందనం దుంగలు లభించాయి. అదే విధంగా మురళీధర్ రెడ్డి టీమ్ రాజంపేట సమీపంలోని రోళ్ల మడుగు వద్ద కూంబింగ్ చేస్తుండగా, జిల్లాకోన వద్ద ఎర్రచందనం దుంగలతో వెళ్తున్న స్మగ్లర్లు కనిపించారు. వీరిని సమీపించే సరికి దుంగలు పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 8 దుంగలు లభించాయి. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు చేయగా, సీఐ బాలకృష్ణ, ఎస్ఐ మోహన్ నాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యసనాలను విడనాడితే..గుండె భద్రం

-యోగా,ధ్యానంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి

-ప్రముఖ కార్డియాలజిస్ట్ డా॥వెంకటరమణ

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 25 ప్రభాతవార్త:



పొగత్రాగడం,మద్యం సేవించడం తదితర వ్యసనాలను విడనాడితే..గుండె భద్రంగా ఉంటుందని వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నరీ హాస్పిటల్ అధినేత,ప్రముఖ కార్డియాలజిస్ట్ డా॥వెంకటరమణ అన్నారు.ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల కోసం కార్డియాక్,మెటర్నటీ ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురికి ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు,ఈసిజి,ఎకో వంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం మీడియాతో డా॥వెంకటరమణ, డా॥నిరుపమలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి,ఆహారపు అలవాట్ల వల్ల గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు.జర్నలిస్టులు ఒత్తిడిని అధికమించేందుకు యోగ,ధ్యానం,వ్యాయామంపై దృష్టి సారించాలన్నారు.తరువాత ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి,బాలచంద్రలు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్‌క్లబ్ కమిటీ పని చేస్తోందన్నారు.జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి మూడు నెలలకు ఓసారి మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు.ఇటీవల కాలంలో అనేకమంది గుండె సంబంధిత అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ క్రమంలో ప్రముఖ వెంకటరమణ కార్డియాక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వైద్య శిభిరంలో ఆసుపత్రికి చెందిన వైద్యులు,వైద్య సిబ్బంది,ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వారికి ఉరిశిక్ష వేయాలి

-ఆంధ్రప్రదేశ్ బిసి విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఉప్పర నాగేశ్వరరావు డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 25 ప్రభాతవార్త:



గోనెగండ్ల మండలం,గంజిల్ల గ్రామంలోని అత్యంత వెనుకబడిన బిసి కులానికి చెందిన ఉప్పర అర్జున్ కుమార్తెపై అత్యాచారానికి పాల్పడిన టి.బడేసా,అతని భార్యకు ఉరిశిక్ష వేయాలని, వారికి సహకరించిన మరో ముగ్గురిని అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఉప్పర నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో యన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని అన్నారు.ప్రస్తుతం ఈ సమాజంలో హత్యలు,అత్యాచారాలు,దుర్మార్గాలు,అరాచకాలు పెరిగిపోయాయాని వాపోయారు.జరుగుతున్న ఈ ఘోరాలన్నీ అధికంగా బిసిలపైనే జరగడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తక్షణం బాధిత కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం,ఆ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు,నిరసనలు పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలోకురువగురు,అన్నమయ్య,పురుషోత్తం,హర్షవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

## మాతమ్మతల్లిని దర్శించుకున్న భానుప్రకాష్

పుత్తూరురూరల్, జూన్ 25 ప్రభాతవార్త:



పుత్తూరు మండలం పరిధిలోని పైడిపల్లి ఆది ఆంధ్రవాడలో ఆదివారం మాతమ్మతల్లి తిరుణాళ్లు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ మాతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు గాలి భానుప్రకాష్‌కి పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

